విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 19 నవంబర్ 2024 8 పేజీలు

కదిలిన ఎర్రదండు

- నివేశన స్థలాల కోసం డిమాండ్
- పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి
- జిల్లా వ్యాప్తంగా అధికారులకు వినతి పత్రాలు

ఒంగోలు మున్సిపల్ కమిషనర్‌కు అర్జీలు అందజేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : పేదల నివేశన స్థలాల కోసం ఎర్రదండు కదం తొక్కింది. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అధికారులకు పేదలు అర్జీలు అందజేశారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున నివేశన స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించాలని అన్నారు. అలాగే ఈ పాటికే నిర్మాణం నిలిచిపోయిన టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. అలాగే పేదలు నివసించే ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఒంగోలులో.....

ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని పేదలకు నివేశిత స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు సీపీఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో పేదలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒంగోలు నగరంలో పేదలకు 30 వేల మందికి ఇళ్ల స్థలాలు అంటూ ఎన్నికల ముందు ఆర్భాటం చేసి కాగితాలను ప్రజలు చేతుల్లో పెట్టిందన్నారు. అయితే ఆ స్థలం ఎక్కడ ఉంది, ఎంత ఉంది అనే విషయం స్పష్టత లేదన్నారు. దీంతో లబ్ధిదారులు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారన్నారు. అలాగే గత టీడీపీ పాలనలో టిట్కో గృహాలు 80శాతం నిర్మించినప్పటికీ వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంలో విఫలమైందన్నారు. గత జగన్ ప్రభుత్వం టిట్కో గృహాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించింది అన్నారు. దీంతో ఒంగోలు పట్టణంలో నివసించే పేదలు అద్దెలు చెల్లించలేక, పిల్లల చదువులు చదివించుకోలేక, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబాలను నడిపేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ఒంగోలు నగర పరిధిలో 2 సెంట్లు మిగతా 2 లో ...

ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని కేసినేనిపల్లి వద్ద 544డి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పల్నాడు జిల్లా నగిరికల్‌కు చెందిన కొందరు తమ బంధువుల కార్యానికి వెళ్లి ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో తెల్లవారు జాము సమయంలో కేసినేనిపల్లి సమీపంలోని రాగానే అందరూ బస్ ఆపుకొని మూత్ర విసర్జనకు దిగగా అదే సమయంలో గాలి వెంకటేశ్వర్లు రోడ్డుకు అటువైపుగా వెళ్లి మూత్ర విసర్జన చేసుకొని రోడ్డు దాటేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో విజయవాడ నుండి కర్నూలు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ తిరుపతిరావు అకస్మాత్తుగా వెంకటేశ్వర్లు కనిపించడంతో అతనిని తప్పించే క్రమంలో పక్కకు తిప్పగా బస్ వెంకటేశ్వర్లు తగిలి ఎదురుగా వున్న టిప్పర్ లారీని ఢీకొట్టింది. దీనితో బస్ నుజ్జు నుజ్జు అయ్యి డ్రైవర్ బస్ లారీ మధ్యలో ఇరుక్కుపోయాడు. బస్సులో ఉన్న కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. అదేసమయంలో చుట్టూ ఉన్న ప్రజలు గుంపులు కావడంతో అటు పక్కగా మిగతా 2 లో ...

సరైన వైద్యం అందించలేరా..?

- రక్తహీనతతో బాధపడుతున్న కస్తూరిభా విద్యార్థినులు
- మంచం పడితేనే తల్లిదండ్రులకు సమాచారం

విశాలాంధ్ర-తాళ్లూరు : కస్తూరిభా విద్యార్థునులు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కోంటూ ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం జ్వరాలు, జలుబు, తలనొప్పి, రక్తహీనత ఇతర సమస్యలతో బాధపడుతున్నా... సరే వారికి సరైన వైద్యం అందక అనారోగ్యం పాలవుతూ రక్తహీనతతో బాధ పడుతున్నారు. పాఠశాలలో ఆరోగ్య కార్యకర్త ఉన్నా సరే సరైన మందులు లేక విద్యార్థులకు ఇవ్వలేని దుస్థితి నెలకొన్నది. అనారోగ్యం పాలైన సరే తల్లిదండ్రులకు సరియైన సమాచారం లేక పోవటంతో వారు సైతం బిడ్డలను చూడలేని దుస్థితి నెలకొన్నది. ఇక తీవ్ర సమస్య ఉత్పన్నమైతే తప్ప మాకు తెలియపటం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులలో రమణాల వారి పాలెంకు చెందిన సైమన్ కుమార్తె మెర్యాని రక్త హీనతతో 4 గ్రాములు మాత్రమే ఉండి మంచం పాలై సోమవారం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఇటువంటి వారు ఇంకా కొంత మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు సరైన వైద్యం అందించి మిగతా 2 లో ...

గూడు కోసం కదం తొక్కిన మహిళలు

బల్లికురవ మండలం కొణిదెన సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ప్రభుత్వాలు మారినా పాలకులు ఎంత మంది వచ్చినా తలదాచుకునేందుకు గూడు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణికిపోతున్నాం... గూడు కోసం మా గోడు వినే నాధుడే కరువయ్యాడు అంటూ సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుతో పేద మహిళలు నినదించారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద పేదలతో కలిసి వ్యక్తిగత అర్జీలు అందజేశారు. చీరాల నియోజకవర్గంలోని ఓడరేవు, దేవాంగపురి కాలనీల్లోని అర్హులైన పేదలతో కలిసి జల్లి విల్సన్ స్థానిక నాయకులు సచివాలయాల వద్ద అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులకు నివాసయోగ్యంగా మిగతా 2 లో ...

వాడరేవులో లబ్ధిదారులతో కలిసి సచివాలయంకు ర్యాలీగా వెళుతున్న జల్లి విల్సన్ తదితరులు

- సీపీఐ, వ్య.కా.స ఆధ్వర్యంలో నినదించిన గొంతులు
- జిల్లా వ్యాప్తంగా సచివాలయాల వద్ద ఇంటి స్థలాల కోసం వ్యక్తిగత అర్జీలు
- చీరాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- అద్దంకి నియోజకవర్గంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిక

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

రోడ్డు ప్రమాదంలో మహిళ, చిన్నారి మృతి 3 లో..

ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లేందుకు ప్రయత్నించిన మిని లారీ, ఎదురుగా వస్తున్న మినీ లారీని ఢీకొట్టింది. విషయం తెలుసుకున్న హై వే,అంబులెన్స్, 108 అంబులెన్స్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్థుల సహాయంతో అందుకోవున్న క్షతగాత్రులను వై పాలెం ప్రభుత్వ వైద్యాలకు తరలించారు. ఈ ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ తిరుపతిరావు 52 అక్కడికి అక్కడే మృతి చెందాడు. క్షతగాత్రులు అయిన వెంకటేశ్వర్లు,దోపాలి బాయ్, శేషగిరిరావు, మనోహర్, వంశీ, విశాల్, హరీత్, సులేమాన్,షరీఫ్, సునీల్, నరేష్ కుమార్ లను 108, హైవే అంబులెన్స్ సహాయంతో యఱ్ఱగొండ పాలెం ప్రభుత్వ వైద్యశాల తరలించారు.తీవ్ర గాయాలు అయ్యి పరిస్థితి విషమంగా వున్న వెంకటేశ్వర్లు నరసరావు పేట తరలిస్తూ వుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.లారీ బస్ మధ్యలో ఇరుకు పోయిన డ్రైవర్ తిరుపతి రావును క్రేన్ సహాయంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం వై.పాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ శివబసవరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సరైన వైద్యం అందించలేరా..?

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్యాలను మెరుగు పరచేలా తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సకాలంలో సమాచారం ఇవ్వాలి

- సైమన్, తండ్రి, రమణాల వారి పాలెం

నాబిడ్డ ఆరోగ్యం పూర్తిగా క్షీణించే వరకు సమాచారం ఇవ్వలేదు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వక ... ఇబ్బందికర పరిస్థితులలో సమాచారం ఇస్తే ఏమి చెయ్యాలి. జ్వరం ఒకటి రెండు రోజుల తగ్గక పోతే తప్పనిసరిగా సమాచారం ఇస్తే మెరుగైన వైద్యం చేయించుకునే వీలుంటుంది. ప్రస్తుతం నాబిడ్డ మంచం పాలైనది. ఇంకా ఐదుగురు వరకు ఇదే పరిస్థితి ఉన్నదని తెలుస్తుంది. బిడ్డలకు న్యాయం జరిగేలా చూడాలి.

భైరవకోనను సందర్శించిన ఏఎస్పీ శ్రీధర్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన, పర్యాటక కేంద్రమైన భైరవకోనను సోమవారం జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ (క్రైమ్) శ్రీధర్ కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఏఎస్పి శ్రీధర్ భైరవకోనలోని జలపాతాన్ని సందర్శించి అనంతరం త్రిముఖ దుర్గాంబ, కాళభైరవేశ్వరిస్వామి శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈఓ వంశీకృష్ణారెడ్డి భైరవకోన ప్రధాన అర్చకులు రామ్మూర్తి శర్మ పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా దామచర్ల పూర్ణచంద్రరావు కుటుంబ సమేతంగా భైరవకోనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముప్పాళ్ల శ్యాంసుందర్‌రాజు, విక్రమరాజు, ఎంఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం - రూ.5లక్షలకు పైగా నష్టం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రమాదవశాత్తు ఇల్లుకాలి పోయి 5 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండలకేంద్రమైన పుల్లల చెరువులోని హనుమాన్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగింది. వీఆర్వో కోటేశ్వరరావు సమాచారం మేరకు హనుమాన్ కాలనీలో నివాసముంటున్న కలివేలపల్లి వీర నారాయణ కుటుంబం నిద్రిస్తున్న సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఇల్లు కాలిపోయింది. ఇంటిలో ఉన్న ఫ్రిజ్, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్, బీరువా, 2 క్వింటాళ్ల బియ్యం, కటింగ్ మిషన్, డ్రిల్లింగ్ మిషన్, మిక్సీ, ఫ్యాన్లు, బంగారు, వెండి ఆభరణాలు కాలి పోయాయని, 5 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగిందని వీఆర్వో తెలిపారు. బాధితులు కలువలపల్లి వీర నారాయణ కట్టుబట్టలతో మిగిలామని ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కదిలిన ఎర్రదండు

(మొదటిపేజీ తరువాయి)

నివేశిత స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు దగ్గర మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ని కలిసి అర్జీలు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక మల్లయ్య లింగం భవన్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు అర్జీ దారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర సమితి నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్ డి సర్దార్, అంజయ్య, ఎస్ టి యు నాయకులు సిహెచ్ ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ సలార్, అబ్దుల్ సత్తార్, ఫేక్ కాసిం, షేక్ షఫీ తోపాటుగా 300 మంది మహిళలు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో....

పేదలకు నివేసిత స్థలాల కోసం కొత్తపట్నంలో అధికారులకు అర్జీలు ఇచ్చారు. కొత్త పట్నం తహశీల్దార్ ఆఫీసు దగ్గరకు కొత్త పట్నం పంచాయితీకార్యాలయం దగ్గరనుండి ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీసు వెళ్ళి దాదాపు 700మంది హాజరై అర్జీలు అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపిటిసి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

పామూరులో..

పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పి.ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక సచివాలయం వద్ద ఇల్లు స్థలాలు లేని ప్రజలతో వ్యక్తిగత అర్జీలు పంచాయతీ కార్యదర్శి కి అందించారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు మండల కార్యదర్శి ప్రభాకర్ సహాయ కార్యదర్శులు సూరిబాబు, మస్తాన్రావు సిపిఐ నాయకులు రఘునాథరెడ్డి, ప్రసాదు, మహేష్, రమణయ్య, వెంకటయ్య, జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

గూడు కోసం కదం తొక్కిన మహిళలు

సాల్మన్ సెంటర్ సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

(మొదటిపేజీ తరువాయి)

ఉండే స్థలాలు గుర్తించి గృహనిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సీపీఐ పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విశ్రమించక పోరాటాలు చేస్తుందని జల్లి విల్సన్ చెప్పారు.

- బల్లికురవ మండలంలో...

అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం బల్లికురవ మండల పరిధిలోని కొనిదెన, సంతమాగులూరు మండలంలోని కోమ్మాలపాడు గ్రామ సచివాలయం వద్ద సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అర్జీలు అందజేశారు. డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్‌కు అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్‌డి ప్రసాద్, సిపిఐ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్లు షేక్ కాలేషాగారి ఖాదర్‌బాషా, మేకల రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు కార్యదర్శి వల్లెపు నరసింహం,సీపీఐ బల్లికురవ మండల కార్యదర్శి వెంకటప్పయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు సచివాలయం వద్ద లబ్ధిదారులు

కర్లపాలెం సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

దరివాదకొత్తపాలెం సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న నాయకులు

దేవాంగపూరి సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

వేటపాలెం సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

ఈపురుపాలెం సచివాలయం వద్ద అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు

- చీరాల నియోజకవర్గంలో...

చీరాల నియోజకవర్గంలో ఓడరేవు, దేవాంగపురి, సాల్మన్‌సెంటర్, ఈపురుపాలెం, వేటపాలెం సచివాయాల వద్ద పేదలతో కలిసి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్, చీరాల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిరమల ప్రకాశ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా వెంకటరావు, పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, వేటపాలెం మండల కార్యదర్శి దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అక్కల నాగమణి, మండల కార్యదర్శి కోలా వీరాజంనేయులు, పొదిలి శ్రీమన్నారాయణ, దుర్గాప్రసాద్, పున్నారావు, శివయ్య,షేక్ సుభాని, కాలేష,శాంతి, నాగలక్ష్మి, మేరి, యానదమ్మ, వీర్లంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

- బాపట్ల నియోజకవర్గంలో

బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జేబీ శ్రీధర్ ఆధ్వర్యంలో పేదలతో కలిసి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య జిల్లా కన్వీనర్ జె.రత్నకుమారి, సీపీఐ మండల నాయకులు షేక్ షబ్బీర్ ఆలీ, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలో మూడవ వార్డు నాల్గోవ సచివాలయం వద్ద సీపీఐ పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాస్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలతో కలిసి అర్జీలు అందజేశారు. దరివాదకొత్తపాలెం సచివాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బక్కా వెంకటరామకృష్ణారెడ్డి, పోలిరెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం పోసుపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 950 కేజీల రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం వలపడి పట్టుకున్నారు ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ విచారణ సమాచారంతో స్థానిక తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఎన్ఫోర్స్మెంట్ డిటి స్వాతిని రేషన్ బియ్యం సీజ్ చేయాలని ఆదేశించారు. దీంతో అక్కడికి చేరుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు 950 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శాఖ గ్రంథాలయం పెద్దారవీడులో ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ పీబీ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా పుస్తక పఠనం అలవాటు నేర్చుకోవాలని, గ్రంథాలయాల ద్వారా ఎంతో విజ్ఞానం ఉందని దాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిఈటీ టీచర్ విద్యార్థినిలచే మిషన్ స్లిప్పింగ్,రింగు ఆటలు ఆడించారు. ఈ పోటీలలో విద్యార్థులు 130 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ గ్రంథాలయ నిరావకుడు వై వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ బాలికలకు పరీక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టులో గల కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాల బాలికలకు సోమవారం ఎంఈఓ 2 బరిగే నరసింహారావు ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు తెలుగు ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులలో డిక్టేషన్ పరీక్షలు నిర్వహించారు. కేజీబీవీ సెక్రెటరీ దేవానంద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

విద్యార్థుల నిరంతర కృషి ఫలితమే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విద్యార్థులు చదువుకునే వయసులో ఎటువంటి సుఖ, సౌఖ్యాలను ఆశించకుండా నిరంతరం కృషి చేస్తే, ఉజ్వల భవిష్యత్తు పొందగలరని మార్కాపురం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామ్ భూపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన దోర్నాల్లోని కస్తూర్బా పాఠశాల యందు విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, మార్కాపురం విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాంభూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు కేవలం మార్గ నిర్దేశం చేయగలరే కాని, కృషి చేయవలసింది, విద్యార్థులే అని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలి అని తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

రోడ్డు ప్రమాదంలో మహిళ, చిన్నారి మృతి

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : లారీ మోటర్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఒక మహిళ, చిన్నారి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రగాయాలయ్యారు. మండలంలో కొత్తూరు గ్రామం వద్ద జరిగిన ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి. మోటర్ సైకిల్పై ప్రయాణిస్తున్న దాసరి గురవయ్య, దాసరి నాగమ్మ(36), చిన్నారి దాసరి పల్లవి(2) దోర్నాల ప్రభుత్వ ఆస్పత్రికి వెళుతున్నారు. అదే సమయంలో పక్కనే వస్తున్న లారీ ఢీకొనటంతో దాసరి నాగమ్మ, దాసరి పల్లవి అక్కడికక్కడే మృతి చెందగా, దాసరి గురవయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు నందిగూడెంకు చెందిన నాగన్న భార్య కాన్పు కావడంతో బిడ్డను చూడటానికి వెళుతున్నట్లు చెపుతున్నారు. మృతురాలు నాగమ్మకు ముగ్గురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కోటపాటి,యారవను సన్మానించిన యూటీఎఫ్

విశాలాంధ్ర-పామూరు : స్థానిక యూటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. సమావేశంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కార్యదర్శులుగా ముప్పాళ్ళ సురేష్, దూల ఉదయ్ కుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జీవో నెంబర్ 117 ను తీసుకొచ్చిన ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టవద్దని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హరియారం సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ హై లు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ జీవో ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి యాప్ల పని భారాన్ని తగ్గించాలని అన్నారు. యూటీఎఫ్ భవన నిర్మాణమునకు ప్రధాన దాత టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కె.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కోటపాటి జనార్దన్ రావు, యారవ శ్రీనివాసులు ను సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పోతులూరయ్య, సీనియర్ నాయకులు గళ్ళచెన్నయ్య, శ్రీనివాస రాజు, వీరబ్రహ్మం, తిరుపతిరెడ్డి, హస్తి. వీరాంజనేయులు, పేట తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

అంబవరం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సీఎస్పురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బంగారు బాల్యం పోటీలలో అంబవరం జి.ప. ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. చిత్రలేఖనం నందు మొదటి బహుమతి జి ప్రవీణ్ కుమార్ (9వ తరగతి) మరియు వ్యాస రచనయందు తృతీయ స్థానమును సిద్దిక్ (9వ తరగతి) సాధించి కనిగిరిలో జరిగే డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. హనుమంతరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మిట్టపాలెం నారాయణస్వామిని దర్శించుకున్న ఎం.పానకాల రావు

విశాలాంధ్ర-సీఎస్పురం : మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నారాయణ స్వామిని ప్రకాశం జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ యం.పానకాల రావు సోమవారం దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జి.ఏ.సత్య నారాయణ, కొమ్మినేని వెంకటరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నివేసిన స్థలాలను మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పేదలైన అర్హులందరికీ మూడు సెంట్ల ఇంటి నివేసనస్థలాలు మంజూరు చేయాలని కోర్తూ సీపీఐ వ్యవసాయకార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి సోమవారం కొనకనమిట్ల గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావుకు అర్జీలు అందజేశారు. సీపీఐ కార్యదర్శి కోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పివి కొండలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని గృహాలు నిర్మించుకునేందుకు అణువుగా లేవని, అర్హులందరికీ మూడు సెంట్ల స్థలము ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు కు అర్జీలు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిగినం వెంకటేశ్వర్లు పిచ్చయ్య అర్జీదారులు పాల్గొన్నారు. కాట్రగుంట సచివాలయంలో కూడా అర్జీలు అందరూ చేశారు.

పైప్ లైన్కు మరమ్మతులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గత కొంతకాలంగా వృధాగా పోతున్న నీరు విశాలాంధ్ర పత్రికలో సోమవారం ప్రచురితం కావడంతో స్పందించిన పంచాయతీ అధికారులు వెంటనే మరమ్మత్తులను చేపట్టారు పైపులైను లీక్ ను నివారించి నీళ్లు రాకుండా అరికట్టారు కొన్ని రోజులుగా నీటితో రాకపోకలకు ఇబ్బందులు గురైన వాహనదారులు గ్రామస్తులు పంచాయతీ అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

బాల్యం బంగారు భవితకు మార్గం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 21 పంచాయతీల్లో బంగారు - బాల్యం కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ, తహసీల్దార్ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరికి మధురానుభూతి అని బంగారు భవిష్యత్తుకు పునాది పడేది కూడా అప్పుడే అని ఇంతటి ప్రాధాన్యం ఉన్న బాల్యాన్ని నేటి బాలలు ఆస్వాదించలేక పోతున్నారని అన్నారు, చదువులు ర్యాంకులు ఒత్తిడి ఎక్కువ కావడం వలన ఆటపాటలకు దూరం కావటం తల్లిదండ్రులు పిల్లలతో తగినంత సమయం కేటాయించకపోవడం ఒంటరితనం వంటి సమస్యలు వారిని చుట్టుముట్టి సమస్యలు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దృష్టి సారిస్తే సమస్యలు మారుతాయని తెలిపారు, గ్రామపంచాయతీలో ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు అటువంటి పిల్లలు ఎవరైనా 0 నుండి 18 సంవత్సరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి ఎటువంటి అవసరాలు ఉన్నాయి ఏ పథకాలు అమలు చేయగలమో గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు, తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ

శ్యామల కాశిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం ప్రజలకు,కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ అని అందుకు నిదర్శనమే ఈ సభ్యత నమోదని కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడిపాటి పల్లి నాగులవరం పందువ, రాళ్లపల్లి, వెదుళ్ళ చెరువు గ్రామాలలో టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, కీసర రమణారెడ్డి, సానా జైపాల్ రెడ్డి, కడెం లక్ష్మయ్య, గోన బర్నబాస్, వెంకటేశ్వర్ రెడ్డి, గుంటకు నరసింహ రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అర్హులైన పేదలకు ఇంటి స్థలం వెంటనే మంజూరు చేసి, పక్కా గృహం నిర్మించాలని సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెం పంచాయతీ కార్యదర్శి ఈ. రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలు నిర్మించుటకు గ్రామాల్లో ఒక సెంటు పట్టణాల్లో కూడా అలాగే ఇచ్చారని తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రెండు సెంట్లు, పట్టణాల్లో మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీని వెంటనే అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. . మేనిఫెస్టోలో పక్కా గృహానికి రూ.4 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు భూమిని కేటాయించండి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల తహశీల్దార్ పుల్లారావును జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పొన్నలూరు మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు చాలామంది ఉన్నారు వ్యవసాయం చేసుకొనుటకు భూమిలేని నిరుపేదలు కూడా ఉన్నారు మండలంలో వివిధ గ్రామాల నందు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ప్రస్తుతం ప్రభుత్వానికి ఉపయోగపడని ప్రభుత్వ భూములు (అనాదినం, పోరంబోకుగా ఉన్న భూములను భూమిలేని నిరుపేదలకు కేటాయించి, వారి జీవనం మనుగడకు అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడవలసిందిగా కోరుతూ జనసేన పార్టీ నుండి తాసిల్దారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అతి తొందరలో విచారణ జరిపి భూమిలేని నిరుపేదలకు భూమిని కేటాయిస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కేతిగుంట్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యశీల కార్యక్రమంలో భాగంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి మండలాధ్యక్షుడు వడ్డే వెంకటరామిరెడ్డి కార్యకర్తలు వరప్రసాద్ దుగును కృష్ణ ఓయ్ మురళి వెంకటరమణ తోటకూరి సమీలు దుద్యాల బాల నారాయణ దాసరి వేణుగోపాల్ యాగంటి రాజేంద్రప్రసాద్ గలిజ గుండ్ల నారాయణ సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలి

సీపీఐ కనిగిరి మండల కార్యదర్శి జీపీ రామారావు డిమాండ్

విశాలాంధ్ర-కనిగిరి : ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలని సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం సిపిఐ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిపి రామారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలుకు స్థలం చూపించకుండా ఉన్నవారందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్లస్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కనిగిరి పట్టణంలో మంచి స్పందన వచ్చిందని ఇళ్ల స్థలాలు పేద ప్రజలకు ఇల్లు ఇచ్చేవరకు సిపిఐ దశల వారి పోరాటం నిర్వహిస్తుందని జిపి రామారావు పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నుండి పనుల నిమిత్తం కనిగిరి పట్టణంలో ఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు చూపించి వెంటనే ఐదు లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనిగిరి పట్టణంలో పొగాకు బోర్డ్ వెనుక సర్వే నంబరు 19 లో 100 కుటుంబాలకుపైగా సంవత్సరం నుండి నివాసాలు ఉంటున్నారని వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. సిపిఐ నాయకులు కాశింపీరా మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని కరెంట్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించు కోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జి.తిరుపాలు జి.రమణయ్యఏఐవైఎఫ్ నాయకులు పుట్టా సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ నాయకులు సిహెచ్.పవన్ కళ్యాణ్ మహిళా సమాఖ్య నాయకులు ఆర్. అంజమ్మ కోటయ్య అంకమ్మ శివ అంకయ్య హనుమంతు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు: భారత కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటా యించాలని సోమవారం టంగుటూరు పంచాయతీ కార్యదర్శి హరి బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టంగుటూరు కార్యదర్శి ప్రభాకర్‌రావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేరయ్య సుశీల తదితరులు పాల్గొన్నారు.

బాలల బంగారు బాల్యాన్ని రక్షిద్దాం

డిప్యూటి సీఈఓ పి.బాలమ్మ

విశాలాంధ్ర-దొనకొండ: బాలల బంగారు బాల్యాన్ని రక్షిద్దామంటూ జడ్‌పీ డిప్యూటి సీఈఓ పి.బాలమ్మ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వివి రామాంజనేయులు అధ్యక్షతన బంగారు బాల్యం వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటి సీఈఓ మాట్లాడుతూ బాలల హక్కులను పరి రక్షిస్తూ, వారి బాధ్యతలను వాటి నిర్వహణను తెలియజేసి చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం బాల బాలికలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నదేవానంద్, తహసీల్దార్ బి.రమాదేవి, ఎంపీడీఓ యం.శ్రీదేవి, ఎంఈఓలు ఎన్.సాంబ శివరావు, షేక్.అమీర్‌బాషా, వైద్యురాలు యం.సునీత, పంచాయతీ కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి తదితరులున్నారు.

పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర-దోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం బంగారు బాల్యం మండల స్థాయి పోటీలను ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి. జగన్నాధరావు మరియు ఎంపీడీఓ నాసర్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులు విద్యార్థులకు మండల స్థాయి పోటీల నిర్వహణపై సూచనలు చేశారు. స్పెషల్ ఆఫీసర్. జగన్నాధరావు మాట్లాడుతూ బంగారు బాల్యం వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాలలో భాగంగా పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహంపై వ్యాసరచన, బంగారు బాల్యంపై వాక్చాతుర్య పోటీ, బాలల భద్రతపై చిత్రకళలు, స్నేహపూర్వక గ్రామం అంశంపై చిత్రలేఖనం, బాలకార్మిక వ్యవస్థ, అక్రమ రవాణా రహిత ప్రకాశం అంశాలపై లోగో, నినాదాల పోటీలను నిర్వ హిస్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ నారాయణరెడ్డి, ఏపీఎం పోలయ్య, ఉపాధ్యాయులు సిఆర్‌పీలు పాల్గొన్నారు.

యువతకు భవితకు బంగారు బాటలు వేద్దాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : చిన్నారులకు బాల్యం నుండే ప్రోత్సాహాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని మండల ప్రత్యేక అధికారి ఎం రమణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్, ఎంపీడీవో ఆర్ జనార్దన్ అధ్యక్షతన బంగారు బాల్యం బాలోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించిన పోటీలలో టి అనిత పెయింటింగ్(మోడల్ స్కూల్ ముండ్లమూరు) బి మధులత రెడ్డి, డ్రైవింగ్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉమామహేశ్వరపురం) ఎం తేజస్విని, లోగో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(ముండ్లమూరు) బికేర్తన, వ్యాసరచన(మోడల్ స్కూల్ ముండ్లమూరు) వి.అన్నాగ్రేసి, స్లోగన్ (మోడల్ స్కూల్ ముండ్లమూరు) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. త్వరలో ఒంగోలు లోని ఏబీఎం కాలేజీలో జరగబోయే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించామన్నారు. వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి తత్వం అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ పోటీతత్వం అలవర్చుకొని ఉన్నత స్థితికి చేరుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ జే సుబ్బారావు, అంగన్వాడి సూపర్వైజర్ బి.సునీత, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎస్ కే హజరత్ అలీ, వెలుగు సిసి కే కోటేశ్వరరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి టి శాంతి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట

పేరుకుపోయిన చెత్త కుప్పలు

- ముళ్ళ కంపలతో వ్యర్థ పదార్థాలతో ఖాళీ మద్యం సీసాలతో కలుషిత వాతావరణం
- పట్టించుకోని అధికారులు,పాలకులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల ప్రజా పరిషత్ కార్యాలయ స్వాగత ముఖ ద్వారం ప్రక్కన చెత్తా చెదారం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వాగతం పలుకుతున్నాయి.చాలా రోజులుగా వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం,తాగి పడవేసిన మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి.పేరుకుపోయిన చెత్తకుప్పలతో ముఖ ద్వారం వద్ద కుళ్ళిపోయిన చెత్తతో దుర్వాసన వెదజల్లుతూ ఉంది. ముళ్ళ కంపలు పెరిగిపోయి కార్యాలయ పనుల మీద వచ్చే పోయే వారికి దర్శనమిస్తున్నాయి.కార్యాలయం సిబ్బంది కానీ, ఉద్యోగులు గాని,సంబంధిత అధికారులు గానీ కార్యాలయంలోకి వెళ్లేటప్పుడు ముఖ ద్వారం వద్ద కుప్పలు కుప్పలుగా ఉన్న చెత్త గురించి పట్టించుకోకపోవడం వాటిని తొలగించాలని ఆలోచన మండల పరిషత్ కార్యాలయ అధికారులు కానీ ఉద్యోగులకు గాని సిబ్బందికిగాని లేకపోవడం శోచనీయం.ప్రతి కార్యాలయం ఆవరణ బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే ఆలోచన సంబంధిత అధికారులకు ఉద్యోగులకు కొంచమైనా ఆలోచన లేకపోవడం పట్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇక్కడ వాతావరణం చూసి విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా మండల పరిషత్ కార్యాలయ అధికారులుగాని,ఉద్యోగులుగాని, సిబ్బందిగాని, కార్యాలయం ప్రవేశద్వారం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ముళ్ళకంపలను,వ్యర్థ పదార్థాలను, ఖాళీ మద్యం సీసాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత శాఖ అధికారులు, పాలకులు చర్యలు చేపడితే బాగుంటుందని ప్రజలు పేర్కొంటున్నారు.

వసతి గృహ విద్యార్థులకు మంచినీటి వసతి కల్పించండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నిజాంపట్నం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు మంచినీటి వసతి కల్పించాలి ఆని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వర రావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వెంకట మురళికి అర్జీ అందజేశారు.డ్రైనేజీ,క్రీడా ప్రాంగణం లోతట్టుగా ఉండి వర్షా భావానికి నీటి నిల్వ విషయమై ప్రజా సమస్యల వేదిక కలెక్టర్‌కి ఇచ్చినా అర్జీ లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గుదే రాజారావు,మాల మహానాడు శీలం రోజున బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, మాతంగి హనుమంతరావు, విద్యార్థుల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వం రైతుల వద్ద నుండి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.సోమవారం బలుసుల పాలెం తుమ్మలపాలెం గ్రామాలలో ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తారని రైతులు ఎవరూ కూడా మద్దతు ధర కన్నా తక్కువకు బయట అమ్మ వద్దని ఆయన అన్నారు. సాధారణ రకం క్వింటాలు మద్దతు ధర రూ.2300లు,75 కేజీల బస్తా రూ.1725లు,40 కేజీల బస్తా ధర రూ.920లుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.అలాగే గ్రేడ్ ఏ రకం క్వింటాలు మద్దతు ధర రూ.2320,75 కేజీల బస్తా రూ.1740,40 కేజీల బస్తా రూ.928 అని అన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఇసుకపల్లి రోడ్డులోని శారద ఐటిఐ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్,త్రిబుల్ రైడింగ్,గంజాయి, సెల్‌ఫోన్ వాడకంతో కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి రేపల్లె ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాచబత్తుని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్రం గుంటూరు వారు రేపల్లె అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డిఎస్పి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదన్నారు. ర్యాగింగ్ వంటి వాటికి దూరంగా ఉండి యువత మంచి మార్గంలో సత్ప్రవర్తనతో ఉండాలన్నారు.విద్యార్థులకు కేవలం అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై త్రిపుల్ రైడింగ్ పై గంజాయి వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించేందుకు అవగాహన కల్పించే చర్యలు పోలీస్ శాఖ చేపట్టిందన్నారు. కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా ద్విచక్ర వాహనం ఇచ్చిన తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విద్యార్థులకు పలు సూచనలు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ తాహిర్ అహ్మద్,శారద ఐటిఐ కాలేజ్ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ,సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు,ఐటిఐ కాలేజ్ ఉపాధ్యాయుడు మండే ప్రసాద్,ప్రిన్సిపాల్ జ్యోత్స్న విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు



విశాలాంధ్ర - కొల్లూరు : కొల్లూరు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో నంసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. సబ్ జూనియర్స్‌కు వారికి నచ్చిన చిత్రాలేఖనం,జూనియర్స్‌కు ప్రకృతి దృశ్యం , సీనియర్స్‌కు జల వనరుల సంరక్షణ అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, కె.డేవిడ్ సైన్స్ ఉపాధ్యాయులు, పి.రాంబాబు,జి.రవికుమార్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఐ.ఎన్.సి ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - రేపల్లె : రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో జరిగింది.మొత్తం ఐదు అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు.వీటిని ఆయా శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై గ్రామసభలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవినూతల, కావూరివారిపాలెం, గవినివారిపాలెం-1,2 గ్రామాల్లో రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ అవుతుందన్నారు.రైతులు మోసపోకుండా రైతు సేవా కేంద్రాలు కొనుగోలు కేంద్రాలుగా పని చేస్తాయన్నారు.కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధర లభిస్తే రైతులు తమ ధాన్యాన్ని బయటివారికి అమ్ముకోవచ్చునన్నారు. రైతుల సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1967ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఆఫియా,హదస్సా,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మూడు దుకాణాలకు నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని మూడు బైఫికేషన్ దుకాణాలకు ఈనెల 28వ తేదీలోగా సంబంధిత అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి తెలిపారు. దరఖాస్తులు ఈనెల 29వ తేదీన పరిశీలన అదే రోజు అర్హులైన అభ్యర్థుల జాబితా ప్రకటన జరుగుతుందని,30వ తేదీన హాల్ టిక్కెట్లు జారీ చేయుట,డిసెంబర్ 2న పరీక్షలు నిర్వహణ,డిసెంబర్ 3న పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల జాబితా ప్రకటన,ఐదో తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆర్డీవో కోరారు.

బొమ్మిడి రామకృష్ణకు ఘన సన్మానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేస్తున్నారు.సోమవారం నిజాంపట్నంలోని అయన నివాసంలో స్వర్ణాంధ్ర బోటు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. సన్మానించిన వారిలో నాయుడు నరసింహమూర్తి, బొమ్మిడి సాయిబాబు, దండుప్రోలు చెన్నయ్య, కొక్కిలిగడ్డ విజయ్,నాయుడు బాలసుందరరావు, మోపిదేవి సాంబశివరావు, మోపిదేవి పసి,నాగిడి సురేష్, చెన్ను నాగార్జున, పీత వెంకటేశ్వరరావు, రాజేష్, వెంకటస్వామి,ఇమ్రాన్‌ఖాన్‌లు ఉన్నారు.

సెక్రటరీలు,వెల్ఫేర్ అసిస్టెంట్ల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎన్పీసీఐ సర్వే,హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌లపై ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్పీసీఐ సర్వే,హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌లను నిర్దిష్ట గడువులోపు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ ఎం.రవి శంకర్ పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలను అందించాలి :తహసీల్దార్

విశాలాంధ్ర - పర్చూరు : వికలాంగులు,గిరిజనుల సమస్యలపై బాపట్ల జిల్లా పాలన అధికారికి అర్జీలను అందించవచ్చునని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు.ప్రతినెల మూడవ శుక్రవారం వికలాంగుల కొరకు,ప్రతి నెల నాలుగో శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్‌కి సంబంధించిన గ్రీవెన్స్ సెల్ నిర్వహించి అర్జీలు తీసుకుంటారని ఆయన అన్నారు.అదే ప్రకారంగా ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో కూడా గ్రీవెన్స్ నిర్వహించి అర్జీలు తీసుకుంటామని,ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం గ్రామ పంచాయితీలో ఎప్పుడో వేసిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ఒరిగి విద్యుత్ తీగలు కిందకి వేలాడడంతో ప్రజలకు ఎంతో సమస్యగా ఉండేది. దీంతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో కొత్త పోల్స్‌ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించటం జరిగిందని పిట్టల వానిపాలెం విద్యుత్ శాఖ ఏఈ కె.చంద్ర శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 19 | నవంబరు | 2024

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో యద్దనపూడి టిడిపి నాయకులు గ్రామానికి చెందిన పోలిశెట్టి రామారావుకు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరావు,సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ,కొండల రాయుడు, ఏ.శ్రీనివాసరావు, ముద్దని శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు అని నిజాంపట్నం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిజాంపట్నం జడ్పీ హై స్కూల్లో విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని చెప్పారు.విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

12 మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనిస్పెక్టర్ పి నాగేశ్వరావు ఆధ్వర్యంలో సబ ఇనిస్పెక్టర్ బి శ్రీహరి, సిబ్బందితో దేవాంగపురి, పాత చీరాల, రామ నగర్,కావూరివారిపాలెం,గవిని వారిపాలెం, పిట్టువారిపాలెం,బుర్లవారిపాలెం గ్రామాలలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావూరివారి పాలెంలో వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 12 ఆంధ్ర గోల్డ్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

దళితులపై దాడులు చేసిన దుర్మార్గులను శిక్షించాలి

విశాలాంధ్ర - చీరాల : దళితులపై దాడులు చేసిన దుర్మార్గులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు.సోమవారం మధ్యప్రదేశ్ లోని గోహత్రి గ్రామంలో బిజెపికి ఓటు వెయ్యలేదని ఇళ్ళు తగలబెట్టి అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ చీరాల తహసీల్దారు కార్యాలయం వద్దనిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షేక్ బాజీ,కాలేషా,షేక్ అబ్దుల్,ఖాదర్,ఇబ్రహీం పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని పందిళ్లపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్,ఆంధ్రప్రదేశ్ చీరాల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడ బలిమి శేఖరారావు అధ్యక్షతన సోమవారం బహుమతి ప్రధానం, చేసారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు అంద జేశారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, ఉదయ్, తేజ, లలిత్ , పీ. డి.లు కె. నాగేశ్వరరావు , టి. వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ బుద్ది మోహనరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు,ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : దివ్యాంగులు,ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రతినెల మూడు,నాల్గవ శుక్రవారాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. అర్జీదారులు వినతి పత్రాల ద్వారా కలెక్టర్కు తమ సమస్యలు విన్నవించారు.తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు.దివ్యాంగులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడకుండా వారి కొరకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తామన్నారు.ప్రతి నెల మూడో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్లో గ్రీవెన్స్ ప్రారంభమవుతుందన్నారు. అలాగే ప్రతి నెల నాల్గవ శుక్రవారం కేవలం ఎస్టీల కొరకు మాత్రమే గ్రీవెన్స్ నిర్వహిస్తామని ప్రకటించారు.దివ్యాంగులు,గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లా అధికారులంతా హాజరు కావాలన్నారు.అదే రోజు మండల స్థాయి,డివిజన్ స్థాయి అధికారులంతా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి నెల రెండు రోజులు కేవలం దివ్యాంగులు,ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమయం కేటాయిస్తామన్నారు. ఆధార్ కార్డులు లేని ఎస్టీల సర్వే మరింత పక్కాగా నిర్వహించాలన్నారు.ఆధార్ కార్డు పొందిన తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వారికి వర్తింప చేయాలన్నారు. చీరాల మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తోపుడుబండ్లపై వ్యాపారం నిర్వహించుకుంటున్న నక్కల జాతి 18 కుటుంబాల వారు కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.వారి జీవనోపాధికి ఆటంకం కలిగించకుండా,రాత్రి సమయాలలో నిద్రించడానికి ఆశ్రయం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ఆర్డీవో పి.గ్లోరియా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'ఏలూరి'కి విజనరీ లీడర్ అవార్డు



విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుకు 2024 విజనరీ లీడర్ అవార్డు లభించింది. బ్రిటీష్ పార్లమెంట్ లండన్ వేదికగా ఈ అవార్డు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రకటించింది.ప్రజల కోసం ప్రగతి కోసం అనే నినాదంతో ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కాంక్షించే ఎమ్మెల్యే ఏలూరికి అరుదైన గౌరవం దక్కింది. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే పలుమార్లు పలు అవార్డులు అందుకున్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజల వెంట ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ పేర్కొంది. దార్శనిక నేతగా, ముందు చూపు కలిగి సమాజం పట్ల అంకితభావం జనంతోనే ఉంటూ నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎమ్మెల్యే నిలుస్తున్నారని పేర్కొంది. ప్రజల కోసం అందరికంటే భిన్నంగా వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడుతూ నూతన సామాజిక ఆవిష్కరణలకు ఏలూరి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. యువతకు పెద్దపీట వేస్తూ రాజకీయంగా, ఆర్థికంగా, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా యువ మేధావులను నూతన ఆలోచనల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తున్నారు. సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సంక్షేమంతో పాటు నిస్వార్థ సేవలు అందిస్తున్నారు.

- అతిరథ మహారథుల సమక్షంలో అవార్డు

యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంట్ వేదికగా ఎమ్మెల్యే ఏలూరికి విజనరీ లీడర్ అవార్డు ప్రకటించారు. అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన ఈ అవార్డుల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రతినిధులు దివాకర్ సుకుల్, మిస్టర్ జాన్ రైన్ఫోర్డ్,

లండన్ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర శర్మ, నవేందు మిశ్రా లు అవార్డును ఎమ్మెల్యే ఏలూరికి ప్రకటించారు.

- గతంలోనూ జాతీయ పురస్కారం

2020లో ఎమ్మెల్యే ఏలూరికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ ఆదర్శ యువ ఎమ్మెల్యే అవార్డు ను అందుకున్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే అవార్డుకు దక్షిణ భారతదేశం నుంచి ఎమ్మెల్యే ఏలూరి అతిరథ మహారథుల చేతుల మీదుగా అందుకున్నారు. మీట్ వరల్డ్ పీస్ యూనివర్సిటీ, భారత స్టూడెంట్ పార్లమెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక పురస్కార ఢిల్లీ లోని రాజపథ్ మౌలానా ఆజాద్ రోడ్డులోని విజ్ఞాన్ భవన్ లో అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరికి ఈ అరుదైన అవకాశం లభించింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడం, మౌలిక వసతులు కల్పనకు కృషి చేయడం విద్య వైద్యానికి పెద్దపీట వేయడం వంటి అనేక అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని అవార్డును అందజేశారు.

కనికర యుత కార్యముల పండుగలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం తూర్పు గుంటూరు సినడ్ రేపల్లె ఫీల్డ్ ఆధ్వర్యంలో సోమవారం కనికరయుత కార్యముల పండుగ ఘనంగా ప్రారంభించారు.తూర్పు గుంటూరు సినడ్ బిషప్ రెవరెంట్ కూరాకుల రత్న మోహన్ ఆధ్వర్యంలో 60 మంది ప్యారిష్ల సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈఎల్సి మోడరేటర్ రైట్ రెవరెండ్ డాక్టర్ కె.ఎఫ్ పరదేశి బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గం ప్రజలందరికీ అనుసరణీయమన్నారు. ఏఈఎల్సి కార్యదర్శి చిన్నం కిషోర్ బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజల కోసమే పోరాడుట వలన సిలువ వేయబడ్డారన్నారు.ఆయన బైబిల్లో పొందుపరిచిన అంశాలను చదవటమే కాకుండా వాటిని అనుసరించినప్పుడే నమ్మకస్తులకు సార్థకత అన్నారు.కార్మెల్ మినిస్ట్రీస్ గుంటూరు కే.పరిశుద్ధ రావు,సెయింట్ పాల్స్ ఒకేషనల్ కాలేజీ తెనాలి ప్రిన్సిపల్ మోపర్తి అబ్రహం లింకన్ తదితరులు కనికర యుత కార్యముల పండుగ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానంలో సుమారు పదివేల మంది వరకు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా పొదిలి మండలం కాటూరివారి పాలెం గ్రామ కాపురస్తులు **మాకినేని అమరసింహం** తండ్రి లేట్ **వెంకట నరసింహం** నకు చెందిన స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంటు **నెం.2115/1969** గల ఒరిజినల్ దస్తావేజును నేను తేదీ **:11-11-2024**న నా బైకు కవర్లో పెట్టి నేను కలెక్టర్ ఆఫీసు ఎదురుగా ఉన్న గౌస్ టీ స్టాల్ నందు టీ త్రాగి ఒంగోలు మున్సిపల్ ఆఫీసుకు నా బైకుపై వెళ్తుండగా మార్గమధ్యంలో నా బైకులో ఉన్న కవర్ ఎక్కడో జారి పడిపోయింది. కావున నా ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల వారు నాకు గాని, నా ఫోన్ నెంబర్‌కి గాని తెలియ పరచవలసిందిగా కోరుచున్నాను.

మాకినేని అమరసింహం,
తండ్రి లేట్ వెంకట నరసింహం, ప్లాట్ నెం..P3, వరుణ్ ఎస్టేట్, దేవుడు చెరువు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా. సెల్: 9849245038

బాధిత కుటుంబాలకు ఎస్పీ పరామర్శ

విశాలాంధ్ర-ఒంగోలు: ఈనెల 17వ తేదీన సుమారు ఉదయం 11.45 గంటల సమయంలో కొప్పోలు సమీపంలో స్కూటీ మీద రోడ్డు పై వెళ్తూ ప్రమాదవశాత్తు ట్యాంకర్ ట్రాక్టర్ ఢీకొని మరణించిన కన్నె ధార రేష్మత్ (16), వడ్డే వికాస్(14), వడ్డే విశాల్ ఏఅశ్విన్ కుమార్(10) అనే ముగ్గురు బాలుర యొక్క బంధువులను సోమవారం జిల్లా ఎస్పీ దామోదర్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లోని మార్చురీ వద్ద పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రహదారి ప్రమాదాల్లో ఎక్కువ శాతం మంది యువకులు/మైనర్లు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. స్కూల్, జూనియర్ కళాశాల్లో చదువుకునే వయసు గల మైనర్ పిల్లలు సరదా కోసం వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీవెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్ ఎస్సైలు హరిబాబు, కృష్ణ పావని మరియు సిబ్బంది ఉన్నారు.

కాళహస్తి బాటను పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-పామూరు : స్థానిక విరాట్ నగర్ నందు కాళహస్తి బాట గా ఉన్నటువంటి 350 సర్వే నెంబర్ ఆక్రమణకు గురి అవుతున్నది. ఈ విషయాన్ని విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన తహసీల్దార్ వివి రమణారావు సోమవారం కాళహస్తి బాటను పరిశీలించారు. సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విరాట్ నగర్ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పలపాటి హరిబాబు, నోసం నాగేంద్ర చారి పాల్గొన్నారు.

మల్లెవారి వివాహ వేడుకల్లో యారవ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చిలకపాడు గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన మల్లె వారి వివాహ మహోత్సవ వేడుకలలో మండల టిడిపి నాయకులు, పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముంబై ' అమెజాన్ ' కంపెనీకి ' శ్రీ హర్షిణి ' విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ఒంగోలు: అమెజాన్ కంపెనీలో జరిగిన ప్రాంగణ ఎంపికలలో ఒంగోలు శ్రీహర్షిణి డిగ్రీ కాలేజీ విద్యార్థి ఏ.హరి హర కుమార్ ముంబై అమెజాన్ కంపెనీలో 9 లక్షల ప్యాకేజీతో ఎంపికఅయ్యాడు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

బాధితులకు న్యాయం అందించాలి

- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించుటకు కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమును జిల్లా ఎస్పీ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వ్రాతపూర్వక పిర్యాదులు/వినతులను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి.

గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించిన ఛైర్మన్ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా సోమవారం రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థిక శాఖ, మున్సిపల్ శాఖ, జైపూర్ మెట్రో,హెచ్‌యుడిసి, సిబ్యుడబ్ల్యుడి, ఎన్‌బిసిసి, ఎన్‌హెచ్‌బి మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు పలు శాఖలతో కమిటీ ఛైర్మన్,ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు అయోధ్యరామి రెడ్డి, హైబీ ఈడెన్, సాయోని ఘోష్,మాల రాజ్య లక్ష్మి షా,లల్లీ ఆనంద్, తనూజా రాణి పాల్గొన్నారు.

200 జిల్లాల్లో యూజర్లకు ఇండోర్ నెట్‌వర్క్

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలోని 20 కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ విఐ ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజ మహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450ం సైట్లలో సమర్థమంతమైన 900 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల విఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్‌వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారు. దీనితో పాటు విఐ గిగానెట్ నెట్‌వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్‌ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా 5,000ం సైట్లలో 2500 మెగా హెర్ట్జ్ బ్యాండ్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా విఐ తమ స్పెక్ట్రంను 10 నుంచి 20 మెగాహెర్ట్జ్‌కి పెంచుకుంది. డిజిటల్ ప్రపంచంలో విశిష్టమైన అనుభూతిని పొందేలా మా కస్టమర్లకు అత్యుత్తమ ఆఫర్లను అందించడంపై మరింతగా దృష్టి పెడతాం" అని వొడాఫోన్ ఐడియా క్లస్టర్ బిజినెస్ హెడ్ ఆనంద్ దానీ తెలిపారు.

బాల పంచాయతీపై సమగ్ర అవగాహన

విశాలాంధ్ర-రాచర్ల : పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ బాల పంచాయితీ అనే కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని మండల ఎంఈఓ వి గిరిధర్ శర్మ అన్నారు ఈ కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాలను వివరించారు బాల పంచాయితీ ప్రాముఖ్యత వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని అనుసరించాలన్నారు అందులోని ముఖ్యాంశాలను ఆయన ఈ విధంగా తెలియజేశారు బాల పంచాయితీ అనేది పాఠశాలలో ఏర్పడే బాలల నేతృత్వంలోని సమస్త ఇది నాయకత్వం బాధ్యత మరియు విద్యార్థులలో పాల్గొనే విధానాన్ని ప్రోత్సహిస్తుంది ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రతిబింబిస్తూ పిల్లల సమస్యలను పరిష్కరించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి మరియు పాఠశాల సమాజానికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి అవకాశం కల్పిస్తుందన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు శివారు ప్రాంతమైన కొప్పుల ఆంజనేయ స్వామి గుడి వద్ద రోడ్డు మీద గుంతలు తప్పించ బోయి నీళ్ల ట్యాంకర్ స్కూటీ మీద వస్తున్న కొప్పోలు దళితవాడ కు చెందిన ముగ్గురు విద్యార్థులను ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక్కొక్క కుటుంబానికి కనీసం 10 లక్షల రూపాయ లైనా ఎక్స్‌గ్రేషియ చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై పూర్తిస్థాయిలో విచారణ జరిపి హత్యకు గురైన షేక్ సమీర్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సైదా డిమాండ్ చేశారు. పై రెండు ఘటనలు లో మృతి చెందిన 4 గురు విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి కనీసం 10 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పుగంగవరంలో సోమవారం ఎరువుల దకాణాలను వ్యవసాయాధికారి ప్రసాద రావు తనిఖీ నిర్వహించారు. వరలక్ష్మి, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్‌లో శ్యాంపిల్స్ ను సేకరించారు. రీజనల్ కోడింగ్ కేంద్రాలను శాంపిల్సు పంపనున్నట్లు ఎఈఓ నాగరాజు తెలిపారు.

బాలల భవితకు గ్రామ సభలు

విశాలాంధ్ర-కంభం : కంభంమండలంలోని హజరత్ గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మహబూబ్ పీరా అధ్యక్షతన సోమవారం బాలల గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ ప్రత్యేక అధికారి మరియు ఎంఈఓ బి.మాల్యాద్రి మాట్లాడుతూ, బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాలలకోసం ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దేశ భవితకు బాలల పురోగతే ప్రధానమని, బాల బాలికలు వారిమధ్య అంతరాలను అసమానతలను అధిగమించి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, ఉపాధ్యాయుడు ఓ రవిబాబు, సిఆర్పీలు,ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలినేనితో జనసేన పార్టీ నాయకుల భేటీ

విశాలాంధ్ర-ఒంగోలు: హైదరాబాదులో బాలినేని శ్రీనివాస రెడ్డి నివాసంలో బందరు పార్లమెంటు సభ్యులు జనసేన పార్టీ నాయకులు బాలశౌరి భేటీ అయ్యారు. వారి ఇరువురి మధ్య జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాలు ప్రకాశం జిల్లా రాజకీయాలు జనసేన పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయి. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ,జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీధీర్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కోటా సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: బసంత్‌లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

డిమాండ్ నోటీసు
సెక్షన్ 13(2) కింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("నియమాలు") కింద

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు,చట్టంలోని నిబంధన3తో చదివే సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత నోటీసుల్లో పేర్కొన్నట్లు మొత్తం బకాయిలను సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ.. చట్టంలోని సెక్షన్13(2) కింద ఈ కింది రుణగ్రహీత(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందించబడనందున, సదరు నోటీసు(లు)ను ప్రత్యామ్నాయ సేవా విధానం అనగా వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(లు)కు అందజేయడమైనది.

వ. నం.	రుణఖాతా వివరాలు	హామీగా పెట్టిన ఆస్తులు
1.	1. రుణగ్రహీత(లు) పేరు: 1) రాజు కమ్యూనికేషన్స్ (రుణగ్రహీత) 2) మోపిదేవి నాగరాజు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) మోపిదేవి స్వాతి (సహ రుణగ్రహీత) మంజూరు తేదీ: 21/01/2023 రుణ ఖాతా సంఖ్య:- USFBVJWLOAN000005007149 రుణం మొత్తం: రూ. 20,32,170/- ఎన్‌పీఏ తేదీ: 02/10/2024 డిమాండ్ నోటీసు తేదీ: 08/10/2024 (16/10/2024న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 20,50,741.70/- (08/10/2024 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు	బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం సబ్ జిల్లా, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ, నిజాంపట్నం గ్రామం, డి.నం. 431-15, ఎఎస్ఎస్ నం.937 లో ఉన్న 96.8 చదరపు గజాల విస్తీర్ణపు స్థలంలో డోర్ నం.5-37 ఆధారంగా 238 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం & 166 ఎసిసి ఇంటి స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: గల్లీ 16అ॥ల వెడల్పు, దక్షిణం: మోపిదేవి ఆదిలక్ష్మి ఆస్తి, తూర్పు: బొమ్మిడి శ్రీనివాసరావు ఆస్తి, పడమర: సైకం నాగేశ్వరరావు ఆస్తి, ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవహక్కులతో కూడిన ఆర్‌సిసి భవనంతో ఎసి.00.02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాల స్థలం.

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను నిర్బంధంలోకి తీసుకోవడానికి దిగువ సంతకందారు బద్ధులవుతారు. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఇక్కడ సూచించిన ఏదైనా హామీగా పెట్టిన ఆస్తి యొక్క విక్రయం, లీజు లేదా మరోవిధంగా వ్యవహరించడం లేదా బదిలీ చేయడం నుండి మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన చట్టం ప్రకారం నేరం మరియు శిక్షార్హమైనది. డిమాండ్ నోటీసు నకలు ఈ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీతలు (లు) కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం దారు నుంచి దానిని సేకరించవచ్చు.

సం/-
(అధీకృత అధికారి),
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేదీ: 19/11/2024

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 19 | నవంబరు | 2024

రాష్ట్రస్థాయి నాటుబండి పూటీ

ఎడ్ల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆరుగాలం వ్యవసాయ పనులతో తీరిక లేకుండా గడిపే రైతులకు ఆటవిడుపుగా సోమ,మంగళవారాలలో రాష్ట్రస్థాయి నాటు బండి పూటీ ఎడ్ల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్ ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని రైతు ఆనందంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. పోటీ నిర్వహకులు మాట్లాడుతూ ఈ పోటీలు న్యూ జూనియర్స్ విభాగానికి ,సీనియర్లు,జూనియర్లు కలిపి ఒకే విభాగముగా పోటీలు నిర్వహించ బడతా యన్నారు.న్యూ జూనియర్స్ బరువు 25 కేజీలు పోటీ సమయం పది నిమిషాలుగా నిర్ణయించామన్నారు. సీనియర్లు జూనియర్స్ బరువు 25 కేజీలు సమయం పది నిమిషాలుగా ఉంటుందన్నారు.రైతుల సహాయ సహకారాలతో ఈ పోటీలను నిర్వ హించుకుంటున్నామన్నారు.ఈ పోటీలకు నిబంధనలు ఆరుగురు మనుషులు మాత్రమే పోటీలో ఎడ్లతో పాటు పాల్గొనాలన్నారు.

సామాజిక సేవలో రెడ్ క్రాస్ సంస్థ

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక సేవలో రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ శ్రేణిలో ఉంటుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.దేవకి వెంకట సుబ్రహ్మణ్యం ఉషారాణి సహకారంతో రెడ్ క్రాస్ సంస్థ కలెక్టరేట్ ఎదుట మంచినీటి బోరింగ్‌ను ఏర్పాటు చేయగా ఆయన సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు.గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులకు రెడ్ క్రాస్ సంస్థ ప్రతి సోమవారం ఉచితంగా భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తాగునీటి సమస్య లేకుండా బోరింగ్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు..రెడ్ క్రాస్ సంస్థ బోర్ ఏర్పాటుతో ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ,బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి బిఎస్ నారాయణ భట్టు,కమిటీ సభ్యులు డి.రామసుబ్బారావు,దేవి రమణబాబు, జె.సత్యనారాయణ రాజు,బి.శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెల్లి విరిసిన సృజనాత్మకత

విశాలాంధ్ర - చీరాల : 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల సందర్భంగా చీరాల శాఖ గ్రంథాలయంలో సోమవారం చిత్రలేఖనం పోటీలు మన చీరాల అనే అంశంపై నిర్వహించారు.ఈ పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి విచ్చేసి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీలను మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ అధ్యక్షులు వేముల చంద్రశేఖర్ నేతాజీ సేవా సమితి ప్రతినిధులు చుండూరి కృష్ణమూర్తి ,సంకా చంద్రమౌళి తదితరులు ప్రారంభించారు.గ్రంథ పాలకురాలు దండమూడి ధనమ్మ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలు మంగళవారంతో ముగుస్తాయని బుధవారం ముగింపు సభలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవని భాను,కిషోర్,రాణెమ్మ,తిరుపతమ్మ పాల్గొన్నారు.

పేదలందరికీ నివాస సౌకర్యం కల్పించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు జల్లి విల్సన్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ నివాస సౌకర్యం కల్పించేందుకు ఎందాకైనా పోరాడుతాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ స్పష్టం చేశారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆంధ్రప్ర దేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని అన్నీ గ్రామ సచివాలయాల వద్ద పేదలతో కలిసి వ్యక్తిగత అర్జీలు అందజే శారు. చీరాల నియోజకవర్గంలోని ఓడరేవు, దేవాంగపూరి కాలనీల్లో జల్లి విల్సన్ స్థానిక నాయ కులతో కలిసి సచివాలయాల వద్ద లబ్ధిదారులతో అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీని నెరవేర్చుతానని చెప్పటం శుభపరిణామం అన్నారు. అర్హులకు నివాస యోగ్యంగా ఉండే స్థలాలు గుర్తించి గృహనిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపధ్యంలో రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విశ్రమించక పోరాటాలు చేస్తుందన్నారు. చీరాల నియోజక వర్గంలో జల్లి విల్సన్‌తో పాటు సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్, చీరాల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిరమల ప్రకాశ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా వెంకటరావు, పట్టణ కార్యదర్శి పైకం రాజశేఖర్, వేటపాలెం మండల కార్యదర్శి డి.వెంకటేశ్వరరెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగమణి, మండల కార్యదర్శి కోలా వీరాజంనేయులు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల వద్ద లబ్ధిదారులతో కలిసి అర్జీలు అందజేశారు.

సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్‌కి

కూలి రేట్లు పెంపు జీవో విడుదల చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ కూలీరేట్ల జీవో విడుదల చేయాలని సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూ నియన్ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి బాసి పైడియ్య హమాలీలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సివిల్ సప్లై డిఎస్ఓ విలియమ్స్‌కు అర్జీ అందజేశారు. ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బత్తుల శామ్యూల్ అదేశాల మేరకు ఇంచార్జ్ డిఎస్ఓని కలసి సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్‌కి కూలి రేట్లు పెంపుదల జీవో విడుదల కానందున సమ్మె చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు 2024 జనవరి 1వ తేదీన నుంచి పెంచాల్సి ఉందన్నారు. నేటికి 11 నెలలు పూర్తి కావస్తున్న ఇచ్చినా హామీ నెరవేర్చ లేదన్నారు.మార్చి నెలలో కార్మిక సంఘాలు చర్చలు జరిగాయని నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే జీవో ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం నుంచి జీవో రాని పక్షంలో 20వ తేది తరువాత ఏ రోజూ అయినా సమ్మె చేయుటకు కార్మిక సంఘాలు నిర్ణయించిందని హమాలీ వర్కర్స్ పని బందు నిర్వహిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.పని మానుకున్నా వారికి పియఫ్, క్లైయిమ్ చేసి వేంటనే ఇవ్వాలని కోరారు.ఈఎస్ఐ అమలుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని కోరారు.హమాలీ కార్మికులకుకు బిల్లులు ప్రతి నెల 10వ తేది లోపు ఇవ్వాలని బాపట్ల పాయింట్ హమాలి కూలీలకు బోనస్‌లు వెంటనే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్ర మంలో కె.రమణ,శ్రీను,ఎమ్.రమణ,అప్పన్న,చిన్న రెడ్డి,రవి బాబు,చంటి,కుమార్ బాబు,రత్న కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలోని వ్యవసాయధికారి సుదీర్ బాబు తమ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో పొగాకు పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగినందున రైతులు పొగాకు పంటకు గిట్టుబాటు ధర పొందలేక తీవ్రమైన నష్టాలను చవిచూసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన సెనగ,మొక్కజొన్న లాంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.సాగు సమయంలో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి సమగ్ర సస్య రక్షణ చేపట్టి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - అద్దంకి : గ్రంథాలయ వారోత్సవాలను పురస్క రించుకొని సోమవారం పట్టణంలోని ప్రకాశం ఉన్నత పాఠశాల,భాష్యం స్కూల్, రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన,వకృత్వం పోటీలు నిర్వహించారు.పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథ పాలకుడు చుండూరి సుగుణ రావు,ప్రకాశం ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మావతి,సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు పాల్గొన్నారు.